జిల్లాలో చెదురుమదురు జల్లులు

ప్రజాశక్తి -కొవ్వూరు

జిల్లా వ్యాప్తంగా గడిచిన 24 గంటలుగా చెదురుమదురు జల్లులు పడుతున్నాయి. నైరుతి రుతుపవనాలు దేశ మంతా విస్తరించనున్నట్లు భారత వాతావరణ శాఖ వెల్లడిం చింది. బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తన ప్రభావంతో రానున్న రెండు రోజులు వర్షాలకురిసే అవకాశం ఉందని వెల్లడించింది. జిల్లాలో గడిచిన 24 గంటల్లో సరాసరిన 1.5 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. పెరవలిలో 3.8, సీతానగరంలో 3.6, గోపాలపురం తాళ్లపూడి మండలాల్లో 2.8, దేవరపల్లి నల్లజర్ల లో 2.4, కొవ్వూరు రాజనగరం మండలాల్లో2.2 చొప్పున, కడియం 1.6, కోరుకొండ ఉండ్రాజవరం 1.4, గోపాలపురంలో 1.0 మిల్లీమీటర్ల చొప్పున వర్షం కురిసింది. పలుచోట్ల మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ చినుకులు పడుతూనే ఉన్నాయి.

నిబంధనలకు పాతర

- ప్రయివేటు, కార్పొరేట్ స్కూళ్లలో కొనసాగుతున్న పుస్తకాలు, బ్యాగుల అమ్మకాలు
- నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజుల వసూలు
- అమలు కాని 25 శాతం ఉచిత సీట్ల నిబంధన
- చోద్యం చూస్తున్న విద్యాశాఖ అధికారులు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

కొవ్వూరు పట్టణంలోని ఓ ప్రయివేటు స్కూలుకు సంబంధించి నిల్వ ఉంచిన(ఆ స్కూల్ పేరుతో ముద్రించిన) పుస్తకాలు, యూనిఫామ్‌లు, టై, బెల్టులు, బ్యాగులను విద్యార్థి సంఘాల నాయకులు పట్టుకున్నారు. ఆందోళన సైతం చేశారు. కానీ విద్యాశాఖ అధికారులను నుంచి ఎలాంటి స్పందనా లేదు.

రాజమహేంద్రవరంలో ఓ రెండు ప్రముఖ కార్పొరేట్ స్కూల్స్ ఆవరణలో స్కూల్ పేరిట ముద్రించిన బుక్స్, బ్యాగులు, యూనిఫాంలు. టై బెల్టులు అమ్ముతున్నారు. విద్యార్థి సంఘాల నాయకులు ఈ వ్యాపారాన్ని బట్టబయలు చేశారు. అయినా విద్యాశాఖ అధికారుల్లో చలనం లేదు.

రాజమమహేంద్రవరంలో ఓ ప్రయివేటు స్కూల్ యాజమాన్యం యూనిఫాంలు, టై బెల్టుల అమ్మకాల విషయంలో ఓ వస్త్ర దుకాణంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఆ దుకాణంలో మాత్రమే యూనిఫాంలు, టై బెల్టులు లభిస్తాయి. ఒక్కో యూనిఫాంకు రూ.2 వేల వరకు వసూలు చేస్తున్నారు. అయినా పట్టించుకునేవారు లేరు. జిల్లాలోని పలు పాఠశాలల యాజమాన్యాలు ఇలా వస్త్ర దుకాణాలతో కమీషన్లు మాట్లాడుకుని, ఆ షాపుల్లో మాత్రమే కొనుగోలు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచిస్తున్నారు. అంతే కాకుండా చాలా స్కూళ్లు నిబంధనలకు విరుద్ధంగా ఒక్కో విద్యార్థి నుంచి అడ్మిషన్ ఫీజు కింద రూ. 5 వేల చొప్పున వసూలు చేస్తున్నాయి. అయినప్పటికీ అధికారులు మాత్రం ఆటుగా చూసిన దాఖలాలు లేవు..

జిల్లాలోని ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలలు నిబంధనలకు పాతర వేస్తున్నాయి. పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు, టై, బెల్టులు, ఇతర విద్యా సామగ్రిని యథేచ్ఛగా అధిక ధరలకు విక్రయిస్తున్నాయి. ఏటా స్కూల్ ఫీజులను ఇష్టారాజ్యంగా పెంచేస్తున్నాయి. వివిధ రకాల ఫీజుల పేరుతో తల్లి దండ్రులపై అదనపు భారం మోపుతున్నాయి. పలు పాఠశాలలు ప్రాథమిక విద్యకే రూ.30వేల నుంచి రూ. 40 వేల వరకు ఫీజులు వసూలు చేస్తున్నాయి. కొన్ని ప్రీప్రైమరీ విద్యకు సైతం రూ.30 వేలకుపైగా వసూలు చేస్తుండడం గమనార్హం. జిల్లాలో 200లకుపైగా ప్రయవేటు, కార్పొరేట్ పాఠశాల లున్నాయి. విద్యా సంస్థలు చదువు, జ్ఞానం అందించే క్షేత్రాలుగా ఉండాలని, ఎలాంటి వ్యాపారం చేయరాదని ప్రభుత్వ నిబంధనలున్నా అవేమీ ఈ సంస్థల్లో అమలు కావట్లేదు. పాఠశాలల ఆవరణలోనే ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి మరీ నోటు పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, ఇతర విద్యా సామగ్రిని బహిరంగంగానే అమ్మకాలు నిర్వహిస్తున్నాయి. స్కూల్ పేర్లతో ముద్రించి మరీ విక్రయిస్తుండడం గమనార్హం. విద్యార్థి సంఘాల నాయకులు స్కూళ్లను పరిశీలించి, ఈ విషయాలను బహిర్గతం చేసి విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్తున్నా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రయివేటు పాఠశాలల్లో అడ్మిషన్ ఫీజు వసూలు చేయరాదు. కానీ రూ.2 వేల నంచి రూ.5 వేల వరకు అడ్మిషన్ ఫీజు వసూలు చేస్తున్నారు. ప్రతి ప్రయివేటు స్కూల్లో 25 శాతం సీట్లను పేద పిల్లలకు కేటాయించి ఉచితంగా విద్య అందించాలనే నిబంధన ఉన్నా, పూర్తి స్థాయిలో అమలవుతున్న దాఖలాలు లేవు. అధికారులు పట్టించుకోకపోవడం కనీసం అటుగా చూడకపోవడంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి.

రాజమండ్రిలోని ఓ ప్రయివేటు విద్యాసంస్థలో అమ్ముతున్న బ్యాకులు, పుస్తకాలను చూపుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

విద్యా వ్యాపారాన్ని అరికట్టాలి

జిల్లాలోని ప్రయివేటు, ప్రభుత్వ పాఠశాలల యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. జిఒ 94.1సి ప్రకారం పాఠశాలల్లో పుస్తకాలు విక్రయించకూడదు. అయినప్పటికీ కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు పుస్తకాలతో పాటు ఇతర విద్యా సామగ్రిని విక్రయిస్తున్నాయి. పైగా పాఠశాలలోనే కొనుగోలు చేయాలని నిబంధన పెడుతున్నాయి. అంతేకాకుండా నిబంధనలకు విరుద్ధంగా అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. కొన్ని స్కూళ్లను పరిశీలించి విద్యాశాఖ అధికారులకు తెలియజేసినా పట్టించుకోవట్లేదు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకోవాలి. నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి.

- ఎన్ రాజా, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి

నిరసన తెలుపుతున్న ఎల్ఐసి ఉద్యోగులు, సిబ్బంది

దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఇన్యూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు పిలుపు నిచ్చారు. ఈ సమ్మెలో ఎల్ఐసి సిబ్బంది పాల్గొం టారని తెలిపారు. సమ్మె సన్నాహకంలో భాగంగా మంగళశారం నగరంలోని ఎల్ఐసి డివిజన్ కార్యాల యం వద్ద మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. యూనియన్ అధ్యక్షుడు మాథ్యూస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎం.కోదండ రామ్ పాల్గొని మాట్లాడారు. రాజమండ్రి డివిజన్‌లో ఉన్న 20 ఎల్ఐసి శాఖా కార్యాలయాల్లో పనిచేసే క్లాస్ 3, 4 ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నార న్నారు. ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా ఉన్న అన్ని ఎల్ఐసి కార్యాలయాల్లో ఈ నిరసన ప్రదర్శన జరిగిందన్నారు. జీవిత బీమా, ఆరోగ్య బీమా పాలసీలపై జిఎస్‌టిను పూర్తిగా రద్దు చేయాలన్నారు. ప్రభుత్వ రంగ ఇన్సూరెన్స్, బ్యాంకులను కాపాడాలని కోరారు. కార్మికుల హక్కులను హరించే కొత్త లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్నారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ వ్యవస్థలను రద్దు చేయాలన్నారు ఎల్ఐసిలో ఖాళీగా ఉన్న క్లాస్-3, క్లాస్-4 ఉద్యోగుల నియామకాలు వెంటనే చేపట్టాలన్నారు. 1995 పెన్షన్ పథకం ఎల్ఐసిలో ఉద్యోగులకు అందరికీ వర్తింపజేయాలన్నారు. ఎల్ఐసిలో ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్‌కు ట్రేడ్ యూనియన్‌గా వెంటనే గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అన్ని రంగాల్లో పని చేస్తున్న ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్‌ల సాధనకు, సోదర సంఘాలతో కలిసి దేశ వ్యాప్తంగా 10 కోట్ల మంది ఈ సమ్మెలో భాగస్వామ్యం అవుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, అన్ని సంఘాల నాయకత్వంతో చర్చించాలని, బీమా రంగంలో విదేశీ పెట్టుబడులను అనుమతించరాదన్నారు. తద్వారా దేశ సార్వభౌమత్వాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, సత్యదేవ, పిఎస్ఎన్.రాజు, ఈశ్వరరావు, పట్నాయక్, ఇమ్రాన్, శిరీష్‌కుమార్, సాయిబాబా, డి.శ్రీనివాస్, బాలు, శ్రీనివాస్, ప్రసాద్, జిలానీ,స్వామి, ప్రకాష్, మహిళా కన్వీనర్ శిరీష, శ్రీలత, రామలక్ష్మి, విజయదుర్గ, భువనేశ్వరి, రమణ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పాము కాటుకు గురై యువతి మృతి



గోకవరం : పాము కాటుకి గురై యువతి మృతి చెందిన ఘటన గోకవరం మండలం కొత్తపల్లి గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కొత్తపల్లి గ్రామానికి చెందిన రెంటు రవీణమాధురి(23) సోమవారం మధ్యాహ్నం తన ఇంటి వద్దన బట్టలు ఉతుకుతోంది. ఈ సమయంలో పాము కాటుకు గురైంది. కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను గోకవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేశారు. అక్కడ వైద్యం పొందుతూ పరిస్థితి విషమించడంతో మంగళవారం మృతి చెందింది. ఈ మేరకు కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

పాఠశాల వద్ద సిపిఎం బృందం

ఉచిత సీట్లకు మంగళం

ప్రజాశక్తి - నిడదవోలు.

విద్యాహక్కు చట్ట ప్రకారం ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో 25శాతం ఉచిత సీట్లకు ఆయా యాజమాన్యాలు మంగళం పాడుత్నున్నాయని సిపిఎం నాయకులు జువ్వల రాంబాబు అన్నారు. పేద విద్యార్థులకు ఉచిత ప్రవేశాలపై తిమ్మరాజు పాలెంలోని ఎకెఆర్‌జి ప్రవేట్ విద్యా సంస్థను సిపిఎం బృందం మంగళవారం పరిశీలించింది. ఈ విద్యాసంస్థల్లో ఉచిత సీట్లను కేటాయించట్లేదని బృందం గుర్తించింది. పభుత్వ సమగ్ర శిక్ష రాష్ట్ర పథక సంచాలకులు ఆదేశాలను సైతం లెక్క చేయకుండా వ్యవహరిస్తున్న ఎకెఆర్‌జి, మరి కొన్ని విద్యా సంస్థల గుర్తింపును రద్దు చేయాలని రాంబాబు డిమాండ్ చేశారు. సరైన కారణాలు లేకుండా ఉచిత సీట్లను నిరాకరిస్తున్న ఎకెఆర్‌జి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులు కన్నా అధికంగా వసూళ్లు చేస్తున్నారన్నారు. నర్సరీ నుంచి 5వ తరగతి వరకు రూ.11వేలు తీసుకోవాల్సి ఉండగా రూ.20వేలకు పైగా వసూలు చేస్తున్నారని రాంబాబు తెలిపారు. దీనిపై తల్లి దండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి ఆందోళన చేబడతామని హెచ్చరించారు. ఈ బృందంలో సిపిఎం కార్యదర్శి గారపాటి ప్రసన్నకృష్ణ తదితరులున్నారు.

ధాన్యం సొమ్ములు ఇప్పించండి సారూ..!

48 రోజులైనా చెల్లించని వైనం
ఆశగా ఎదురుచూస్తున్న అన్నదాతలు

ప్రజాశక్తి - గోపాలపురం

ధాన్యం సొమ్ములు ఇప్పించండి సారూ... అంటూ దీనంగా అడుగుతున్నారు అన్నదాతలు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోపే రైతుల ఖాతాలకు నగదు జమ చేస్తాంటూ ప్రభుత్వం ప్రకటనలు గుప్పించింది. 48 రోజులైనా డబ్బులు పడకపోవడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. గోపాలపురం మండలంలో రబీలో 848 మంది రైతులు పంటను సాగుచేశారు. ఏప్రిల్, మే నెలల్లో 12,164 క్వింటాళ్ల ధాన్యాన్ని రైతుల నుంచి ప్రభుత్వం కొనుగోలు చేసింది. దీనికి సంబంధించి సుమారు రూ.28.10 కోటకుపైగా సొమ్ములను రైతులకు చెల్లించాల్సి ఉంది. రైతు పంటకు సంబంధించి ఎఫ్‌టివోస్ స్లిప్పులు 1,367 ఉండగా వీటిలో కొన్నింటికే నగదు జమ చేశారు. ఇంకా 245 ఎఫ్‌టిఒ స్లిప్పులకు సంబంధించి రూ.5.12 కోట్లు డబ్బులు చెల్లించాల్సి ఉంది. మే 8వ తేదీ వరకూ మాత్రమే రైతులకు నగదు జమ చేశారు. ఆ తరువాత నుంచి నిలిపేశారు. దీంతో రైతులు అధికారులు, బ్యాంకుల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు. వ్యవసాయం చేసేందుకు అధిక వడ్డీలకు అప్పులు చేశామని, ఇంట్లో బంగారిన్ని తాకట్టు పెట్టామని రైతులు తెలిపారు. పండించిన పంటకు నేటికీ డబ్బులు జమ కాకపోవడంతో ఆర్థికంగా నష్టపోతున్నామని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డబ్బులు చెల్లించాలని వారు కోరుతున్నారు. దీనిపై ఎఒను వివరణ కోరగా ధాన్యం కొనుగోలు సొమ్ములు తమ పరిధిలోకి రావదన్నారు. పౌర సరఫరా అధికారులను సంప్రదించాలని తెలిపారు. పౌర సరఫరా అధికారులను సంప్రదించేందుకు ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు..

విపత్తుల సమాచారం కోసం సాచేట్ యాప్

డౌన్‌లోడ్ చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

విపత్తుల సమాచారం కోసం 'సాచేట్' (SACHET) యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని, అందులో వచ్చే హెచ్చరికల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పి.ప్రశాంతి ప్రజలకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ విపత్తుల నిర్వహణ బృందం జిల్లా విపత్తుల నిర్వహణ సంస్థ పనితీరు, నూతనంగా ప్రతిపాదించిన ఎస్‌డిఎంఎ-2025 నమూనా ప్రతిపాదనలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బృందం సభ్యులు నావెల్ ప్రకాష్ మాట్లాడారు. జిల్లా స్థాయిలో విపత్తుల నిర్వహణ వ్యవస్థ కార్యకలాపాలపై చర్చించి, లోపాలను గుర్తించి భవిష్యత్తులో అవి పునరావృతం కాకుండా తీసుకునే చర్యల కోసం ఈ సమావేశం నిర్వహించామన్నారు. ఈ సమావేశానికి జడ్‌పి చైర్మన్ హాజరుకావడంపై అభినందనలు తెలిపారు. 2005లో రూపొందించిన మార్గదర్శకాల్లో కొన్ని మార్పులు సూచిస్తూ చేసి 2025 నమూనా ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. వాటిపై క్షేత్ర స్థాయిలో చర్చిస్తున్నామన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు, అదే సమయంలో పారిశ్రామిక రంగంలో ఆదాయాల్లో రూ.200 కోట్ల లాభాల్లో రెండు శాతం, రూ.500 కోట్ల లాభాల్లో 5 శాతం మేర సిఎస్ఆర్‌ఫండ్ ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. దీనికి సంబంధించి ఆయా సంస్థలకు తగిన సమాచారం ఇవ్వాలన్నారు. 2025 ఎన్‌డిఎంఎస్ ముసాయిదా ప్రతిపాదనలో పేర్కొన్న అంశాలపై పిపిటి ద్వారా సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకొచ్చామన్నారు. విపత్తుల నిర్వహణ విషయంలో ప్రజలను స్వచ్ఛందంగా భాగస్వామ్యం చేయాలని, అందుకోసం అవగాహన కల్పించాలని కోరారు.

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా జడ్‌పి చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు మాట్లాడుతూ విపత్తుల సమయంలో శాఖల వారీగా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. విపత్తుల నేపథ్యంలో అందరి సెల్ ఫోన్లకు సందేశాలు వస్తున్నాయన్నారు. వివిధ శాఖలు చేపడుతున్న చర్యల వల్ల ఆస్తి, ప్రాణ నష్టాలను చాలా వరకూ నివారిస్తున్నారన్నారు. వరదలు సమయంలో సారవంతమైన భూములు నదిలో కలిసిపోతున్నాయన్నారు. ఈ మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. శాఖల వారీగా చర్యలు తీసుకోవడం కన్నా సంయుక్త కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసి అమలు చేయడం ద్వారా ఇటువంటి విపత్తులను అధిగమించే వీలుంటుందన్నారు.

జెసి ఎస్.చిన్నరాముడు మాట్లాడుతూ జిల్లాలో ప్రతి మూడు నెలలకు ఒకసారి డిడిఎంఎ సమావేశం నిర్వహిస్తునట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ జారీ చేసే సూచనలు, హెచ్చరికలపై ఎప్పటికప్పుడు అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పిస్తున్నామన్నారు. కొత్త జిల్లాలు ఏర్పాటు చేసిన తర్వాత జిల్లా విపత్తుల నిర్వహణ సంస్థల్లో మౌలిక సదుపాయల కల్పనకు నిధులను విడుదల చేయాల్సి ఉందన్నారు. పిడుగులు పడే సందర్భంలో ప్రజలను అప్రమత్తం చేసేందుకు గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలను చేపట్టామన్నారు. గోదావరి నది మధ్యలో ఉన్న ముల్లకల్లంక గ్రామానికి వంతెన నిర్మాణం మధ్యలో నిలిచి ఉన్న విషయాన్ని అధికారులు కమిటీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమావేశంలో కేంద్ర బృంద సభ్యులు అండర్ సెక్రటరీ అభిషేక్ బిశ్వాస్, సీనియర్ కన్సల్టెంట్ అభినవ్ వాల్యా, డిఆర్ఒ టి.సీతారామమూర్తి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డి.భాస్కర్‌రెడ్డి, రాష్ట్ర డిజాస్టర్మెంట్ డిఎస్‌పి సిహెచ్.పీటర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

డిప్యూటీ డిఎంహెచ్‌ఒగా సరిత

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

డిప్యూటీ డిఎం హెచ్‌ఒగా డాక్టర్ పి.సరిత మంగళవారం బాధ్యతలను స్వీకరించారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.వెంకటేశ్వరావును మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఒ డాక్టర్ కె.వెంకటేశ్వరావు మాట్లాడుతూ రాజమహేంద్రవరం డివిజన్‌లో ఉన్న అన్ని గ్రామీణ, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెరుగరైన వైద్యసేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఒ సరిత మాట్లాడుతూ జిల్లాలో జరిగే ఆరోగ్య కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించి జిల్లాను ఉన్నత స్థానంలో ఉండేటట్లు చూస్తానని తెలిపారు.

క్రికెట్‌లో చాగల్లు విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు జడ్‌పి హైస్కూల్ విద్యార్థిని ఎం.తేజశ్రీ క్రికెట్‌లో ప్రతిభ చాటుతోంది. ఈ నెల 10, 11, 12 తేదీల్లో మంగళగిరిలో జరిగిన అండర్-15 రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీల్లో రజిత పతకాన్ని సాధించిందని వ్యాయామ ఉపాధ్యాయురాలు జె.విజయలక్ష్మి తెలిపారు. మంగళవారం జరిగిన సమావేశంలో తేజశ్రేని హెచ్ఎం ఎస్.వాసవి అభినందించారు. అలాగే పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కె.గోపాలకృష్ణ, గ్రామస్తులు, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

ఆర్‌టిసి ఎంప్లాయీస్ యూనియన్ గోకవరం డిపో నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-గోకవరం

డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

గోకవరం ఎపిఎస్ ఆర్‌టిసి డిపో ఎంప్లాయీస్ యూనియన్ నూతన కార్యవర్గం సోమవారం ఎన్నికైంది. యూనియన్ అధ్యక్ష కార్యదర్శులుగా నల్ల వీరబాబు, పైడిమళ్ల లక్ష్మణరావు, ఎన్నిక య్యారని జిల్లా కార్యదర్శి జి.చిరంజీవి తెలిపారు. సోమవారం గోకవరంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అనంతరం డిపో మేనేజర్ సుచరిత మార్గరేట్‌కు జిల్లా కార్యదర్శి చిరంజీవి నూతన కమిటీని పరిచయం చేశారు. డిపో సమస్యలపై డిఎంకు వినతిపత్రం అందించారు. డిపోలోని వివిధ శాఖలకు ఎడిసిల సప్లింగ్ చేయాలన్నారు. డిజిటల్ ఛార్ట్‌ల అమలు విషయంలో నిబంధనలను తప్పకుండా పాటించాలని తెలిపారు. యూనియన్ సభ్యులపై కక్ష సాధింపు చర్యలను మానుకోవాలన్నారు. సిబ్బంది రెస్టు రూమ్‌ల్లో వసతులు కల్పించాలన్నారు. సిబ్బంది వాడుతున్న మోటార్ సైకిల్ స్టాండ్‌ను బాగుచేయాలన్నారు. 2019 సర్క్యులర్ తప్పకుండా అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టిఐ.ప్రసాదు, డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.కృష్ణ, చీకట్ల వెంకటేష్, ఎస్ఎస్.నారాయణ, నానాజీ, సిసిఎస్ అప్పాజీ, ఎ.గౌరీశంకర్, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి

ప్రజాశక్తి - తాళ్లపూడి

ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని ఎంపిడిఒ వేణుగోపాలరెడ్డి సిబ్బందికి సూచించారు. ఇటీవలే ఆయన ఎంపిడిఒగా బాధ్యతలు స్వీకరించారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఎంపిడిఒ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ పరిపాలనాపరంగా అన్ని అంశాల్లోనూ మెరుగైన పనితీరును కనబర్చాలన్నారు. ప్రభుత్వం పథకాలను అమలు చేయడంలో భాగస్వాములు కావాలన్నారు. విధుల నిర్వహణపై అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో పలు గ్రామాల కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్స్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

ముంపు నుంచి కాపాడాలి

చిలకపాడు కాలనీ వాసుల గోడు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

గోస్తని కాలువ ముంపు నుంచి తమను కాపాడాలని చిలకపాడు జగనన్న కాలనీ వాసులు వేడుకుంటున్నారు. కాలనీకి ఆనుకుని ఉన్న గోస్తని కాలువ వల్ల తరచూ తాము ముంపునకు గురవుతున్నామన్నారు. కాలువ గట్టుతో సమానంగా ఉండడం కారణంగా ఒక్క అడుగు నీటి మట్టం పెరిగినా కాలనీ ముంపునకు గురవుతుందన్నారు. వర్షాకాలంలో చిన్నపాటి వర్షానికే కాలనీలో రోడ్లన్నీ వర్షపు నీటితో మునిగి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీ ప్రాంతమంతా తుప్పలతో నిండిపోయిందన్నారు. విష సర్పాలు, కీటకాలకు నెలవుగా మారిందన్నారు. తరచూ ఇళ్లల్లోకి పాములు, విషపు పురుగులు చేరుతున్నాయన్నారు. పాములతో పిల్లలు బెంబేలెత్తుతున్నారన్నారు. ఎప్పుడు ఏ పాము కాటుకు గురవుతామో తెలీక ఆందోళన చెందుతున్నామని కాలనీ వాసులు షేక్ ఫాతిమాబీబీ తెలిపారు. సరైన రోడ్లు, డ్రెయినేజీ సదుపాయం లేక చిన్నపాటి వర్షానికే మోకాల్లోతు నీరు కాలనీలోకి చేరుతుందన్నారు. డ్రెయినేజీలు లేక ఇంకుడు గుంతల్లో మురుగునీరు వర్షపు నీటితో కలిసి కాలనీ అంతా దుర్వాసన వస్తుందన్నారు. కాలువ గట్టుకు సుమారు 200 మీటర్ల మేర రివిట్ మెంట్ వాల్ నిర్మిస్తే సమస్య పరిష్కారం అవుతుందని వారు తెలిపారు. కాలనీలో 36 మందికి ఇళ్ల స్థలాలు కేటాయించగా 32 కుటుంబాలు ఇళ్లను నిర్మించుకుని ఇక్కడే ఉంటున్నాయన్నారు. కాలనీ ఏర్పడినా ఇంతవరకు తమ సమస్యలు వినడానికి ఎవరూ రాలేదని వాపోయారు. పాలకులు, అధికారులు తమ సమస్యకు పరిష్కారం చూపాలని కాలనీ వాసులు దొంగర లక్ష్మి, చింతగుంట నాగలక్ష్మి, ఉదయ కృష్ణయ్య, ఎన్.అన్నపూర్ణ, భవాని, రామలక్ష్మి, వరలక్ష్మి, షేక్ నాగూర్, బీబీ షేక్‌అమ్మాజీ తదితరులు కోరుతున్నారు.

తుప్పలతో నిండిపోయిన కాలనీ

గట్టును ఆనుకుని ప్రవహిస్తున్న కాలువ

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

నగర పంచాయతీ పరిధిలోని పల్లిపాలెం సెంటర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. జాతీయ రహదారి 216లోని పల్లిపాలెం వద్ద సోమవారం అర్ధరాత్రి సమయంలో బైక్‌పై అమలాపురం వైపు వెళ్తున్న భీమవరపు బాలయోగి(45) అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న కాలువలో పడి మృతి చెందాడు. మంగళవారం ఉదయం అతని మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలాన్ని సిఐ మోహన్‌కుమార్, ఎస్ఐ జ్వాలాసాగర్ చేరుకుని పరిశీలించారు. అనంతరం స్థానికంగా ఉన్న సిసి పుటేజ్ పరిశీలించగా వేగంగా బైక్ నడిపి, అదుపుతప్పి ప్రమాదం భారిన పడి బాలయోగి మృతి చెందినట్లు పోలీసులు గుర్తించారు. మృతుడు అమలాపురం మన్నా కాలనీకి చెందిన వ్యక్తిగా గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ముమ్మిడివరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

డీజిల్ ట్యాంకర్ సీజ్

ప్రజాశక్తి-తాళ్లరేవు

యానాం నుంచి డీజిల్ అక్రమంగా తరలిస్తున్న ట్యాంకర్‌ను సీజ్ చేసి ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు కోరంగి ఎస్ఐ పి.సత్యనారాయణ తెలిపారు. మంగళవారం కోరంగి పోలీస్ స్టేషన్ వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న సందర్భంగా ఆయిల్ ట్యాంకర్ గుర్తించామన్నారు. అనకాపల్లికి చెందిన ఇద్దరిని అదుపులోకి తీసుకుని సుమారు 10 వేల లీటర్ల డీజిల్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఒ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

పేకాట శిబిరంపై దాడి

ఐదుగురు అరెస్ట్

ప్రజాశక్తి - జగ్గంపేట

మండల కేంద్రమైన జగ్గంపేట శివారులో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై మంగళవారం పోలీసులు దాడి చేసి ఐదుగురిని అరెస్ట్ చేశారు. సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎస్ఐ రఘునాథరావు సిబ్బందితో కలిసి గోకవరం రోడ్డులోని పోలవరం కాలువ పక్కన పేకాట శిబిరంపై దాడి చేశారని, ఐదుగురిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ.10,100 నగదు స్వాధీనం చేసుకున్నారని తెలిపారు.

అసభ్యకర పోస్టుల కేసులో ముగ్గురు అరెస్ట్

ప్రజాశక్తి-పిఠాపురం

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను అవమానపరుస్తూ సోషల్ మీడియా వేదికగా అసభ్యకర పోస్ట్‌లు చేసిన ముగ్గురిని అరెస్టు చేసినట్లు పిఠాపురం సిఐ జి.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 21న విశాఖపట్నంలో జరిగిన ప్రపంచ యోగా దినోత్సవంలో ప్రధాన నరేంద్ర మోడీ, సిఎం చంద్రబాబుతో కలిసి పాల్గొన్న మంత్రి పవన్ కళ్యాణ్‌ను కించపరిచే విధంగా సోషల్ మీడియాలో పోస్టును షేర్ చేసిన ముగ్గురిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఉప్పలగుప్తం మండలం యానాంకు చెందిన కర్రి వెంకట సాయివర్మ, మచిలీపట్నం మండలం వలందపాలెం గ్రామానికి చెందిన పాముల రామాంజనేయులు, హైదరాబాద్ సరూర్‌నగర్ చెందిన షేక్ మహబూబ్‌ను అరెస్టు చేసినట్టు తెలిపారు.

ట్రిపుల్ ఐటికి ఐదుగురు ఎంపిక

ప్రజాశక్తి-కడియం

మండలం నుంచి ప్రభుత్వ పాఠశాలలకు చెందిన ఐదుగురు విద్యార్థులు ట్రిపుల్ ఐటిలో సీట్లు పొందారు. మాధవరాయుడుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థినిలు పమ్మి లీలామేఘన, పడాల అవంతిక, సంగీత భ్రమరాంబిక ట్రిపుల్ ఐటిలో సీట్లు సాధించారు. 2024-25 విద్యాసంవత్సరం 10వ తరగతి పరీక్షల్లో ఈ పాఠశాల నూరు శాతం ఉత్తీర్ణత సాధించింది. అలాగే మండలంలోని కడియపులంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ఎస్.భాగ్యలక్ష్మి, దుళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి టి.సాయిదుర్గదివ్యశ్రీ ట్రిపుల్ ఐటిలో సీట్లు సాధించారు. వీరిని సర్పంచ్‌లు అన్నందేవుల చంటి, పాటంశెట్టి రాంజీ, కొండపల్లి పట్టియ్య, అలాగే పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, గ్రామ పెద్దలు, పలువురు ప్రముఖులు అభినందించారు.

కమిషనర్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

ప్రజాశక్తి - యానాం

యానాం నూతన మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఐఎఎస్ అధికారి బుద్ధి అఖిల్ ను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన ఛాంబర్ లో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాలతో సత్కరించారు. అనంతరం యానాంకు సంబంధించిన పలు సమస్యలను కమిషనర్ అఖిల్ కు వారు వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్ధాని దినేష్, కాటంశెట్టి రామ్మూర్తి, మెల్లం చిన్నా, చెక్కల అరుణ్ కుమార్, బలగం గణేష్, వైదాడి శ్రీనివాస్,నాగిడి విజయ్ వర్మ తదితరులు కమిషనర్ ను కలిశారు.

సమస్యల పరిష్కారానికి ప్రజలు నేరుగా కలవొచ్చు : కమిషనర్

ప్రజాశక్తి - యానాం

సమస్యల పరిష్కారానికి తనను ప్రజలు నేరుగా కలవొచ్చని మున్సిపల్ కమిషనర్, ఐఎఎస్‌అధికారి బుద్ధి అఖిల్ తెలిపారు. మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో మంగళవారం తనను కలిసిన విలేకరులతో ఆయన మాట్లాడారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించనున్నట్టు తెలిపారు. ప్రజలు రోజుల తరబడి ఆఫీసుకు తిరిగే పరిస్థితి లేకుండా చేస్తానన్నారు. యానాంకు సంబంధించిన ఆయా అంశాలను సమగ్రంగా పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకుంటానని తెలిపారు. ప్లాస్టిక్ నిషేధం అమలు అంశాన్ని ప్రస్తావించగా పరిశీలిస్తానని తెలిపారు. యానాం లోని ప్రధాన వీధుల్లో డ్రైన్లను ఆక్రమించి దుఖానాలను విస్తరిస్తుండటం వల్ల రహదారులు ఇరుకవుతున్న విషయాన్ని కమిషనర్ దష్టికి తీసుకెళ్లడం జరిగింది. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామన్నారు

ప్రమాదకరంగా 516డి జాతీయ రహదారి

కుంగిన, గుంతల రోడ్డుతో ప్రమాదాలు

ప్రజాశక్తి - గోపాలపురం

దేవరపల్లి-జీలుగుమిల్లి 516డి జాతీయ రహదారి గోపాలపురం పరిధిలో ప్రమాదకరంగా మారింది. ఈ జాతీయ రహదారి గోపాలపురం శివారు దేవరపల్లి వైపుగా ఉన్న రోడ్డులో నాణ్యత లోపించింది. మూడేళ్ల క్రితం ఈ రోడ్డును నిర్మించారు. నాణ్యత లోపించడంతో ఈ తారు రోడ్డు అస్తవ్యస్తంగా మారింది. అధిక ఉష్ణోగ్రతకు తారు కరగడం, అదే సమయంలో భారీ వాహనాలు వెళ్లడంతో రహదారి అడుగుమేర గుంతలు ఏర్పడ్డాయి. తారు మొత్తం ఒక వైపుగా అడుగు ఎత్తులో చేరి గుట్టలుగా మారాయి. సుమారు 200 మీటర్ల పైగా ఇదే తరహాలో రోడ్డు దిగిపోయి ప్రమాదాలకు నెలవుగా మారింది. తారు గట్టులుగా ఏర్పడిన విషయం గమనించకపోవడంతో ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాలు వాటిపై నుంచి వెళ్తూ అదుపుతప్పుతున్నాయి. ఈ రోడ్డులో భారీ వాహనాలు వెళ్లడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. రోడ్డు సరిగా లేకపోవడంతో పలుమార్లు ఇక్కడ ప్రమాదాలు చోటుచేసుకున్నాయని స్థానికులు చెబుతున్నారు

అలాగే ఇదే జాతీయ రహదారిలో గోపాలపురం శివారు-కొయ్యలగూడెం వైపుకు తాడిపూడి కాలువ క్రాసింగ్ వద్ద ఇరిగేషన్ వారు గతంలో కల్వర్టు ఏర్పాటు చేశారు. కల్వర్టు దిగే ప్రాంతంలో ఈ గోతులు ఉండటంతో వేగంగా వస్తున్న ప్రయాణికులు గోతిలో పడటం, లేదా గోతిని తప్పించే క్రమంలో అదుపుతప్పి పడిపోవడం వంటి ఘటనలు నిత్యం ఇక్కడ చోటు చేసుకుంటున్నాయి. గతంలో ఒక లారీ కల్వర్టు రెయిలింగ్‌ను గోడను ఢీకొట్టి కాలువలో పడిపోయింది. ఏడాది అయినా నేటికీ ఇక్కడ రెయిలింగ్‌ను నిర్మించలేదు. భారీ ప్రమాదం చోటుచేసుకోక ముందే అధికారులు స్పందించాలని, రక్షణ చర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు. ప్రమాదాలు జరగకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

జాతీయ రహదారిపై ఏర్పడిన గుంతలు

'తొలి అడుగు'లో పాల్గొన్న విసి ప్రసన్నశ్రీ

ప్రజాశక్తి - రాజానగరం

కూటమి సర్కార్ ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సోమవారం అమరావతిలో నిర్వహించిన "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమ వివరాలను ఆమె తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఏడాది కాలంలో చేపట్టిన సంస్కరణలు, అందించిన సంక్షేమం, అభివృద్ధికి చేసిన కృషిని వివరించారన్నారు. వికసిత్ ఆంధ్రప్రదేశ్, స్వర్ణాంధ్ర- 2047, అసెంబ్లీ నియోజక వర్గాల వారీగా రూపొందిస్తున్న ప్రణాళిలు వంటి కార్యక్రమాల్లో ఆయా జిల్లాల పరిధిలోని యూనివర్శిటీలు బాధ్యతయుతమైన, చైతన్యవంతమైన పాత్ర పోషించాలని సిఎం కోరారన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర-యోగాడే కార్యక్రమాలు రికార్డులు సృష్టించాయని, 21 వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులు, 2 గిన్నిస్ వరల్డ్ రికార్డులతో ఎపిని చరిత్రలో నిలిపారని సిఎం చెప్పారన్నరు. అలాగే నన్నయ విశ్వవిద్యాలయం యోగాంధ్ర ప్రోగ్రాం విశేషాలు వీసీ తెలిపారు. యోగాంధ్ర ప్రోగ్రాంలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం కుటుంబంలో 18662 మంది విద్యార్థులు యోగాంధ్ర ప్రోగ్రాంలో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని చెప్పారు. దీనికి ఫలితంగా నన్నయ విశ్వవిద్యాలయానికి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, మిరాకిల్స్ వరల్డ్ రికార్డ్ సొంతమయ్యాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏలు, ఆయా విశ్వవిద్యాలయాల వీసీలు, అధికారులు పాల్గొన్నారని తెలిపారు.

ఎంఎల్ఏ పితానితో విసి ప్రసన్నశ్రీ

అభ్యంతరాలను రాతపూర్వకంగా అందించాలి

ప్రజాశక్తి - తాళ్లపూడి

గోదావరి ఇసుక తొలగించేందుకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే బుధవారంలోగా స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రాతపూర్వకంగా తెలియజేయాలని కొవ్వూరు ఆర్‌డిఒ రాణి సుస్మిత తెలిపారు. మండలంలోని ప్రక్కిలంక గ్రామ రెవెన్యూ పరిధిలోకి వచ్చే లంక భూముల్లో మేటలు వేసిన ఇసుకను డిసిల్టేషన్ చేసుకునేందుకు ప్రభుత్వ అనుమతులు కోరుతూ ప్రక్కిలంక సచివాలయం వద్ద మంగళవారం ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడారు. ఇసుక తొలగించే విషయంపై ఇప్పటికే కొంతమంది నేరుగా అభిప్రాయాలు వెల్లడించారన్నారు. సంబంధిత శాఖ అధికారులు మాట్లాడుతూ 31.95 హెక్టార్లలో ఇసుక డీసిల్టేషన్ చేయాల్సి ఉందన్నారు. ఈ మేరకు ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించామన్నారు. పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ ఇసుక రవాణా వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. దీనిపై ఆర్‌డిఒ మాట్లాడుతూ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లక్ష్మీలావణ్య, మైనింగ్ ఈడి ఫణి భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభిప్రాయ సేకరణ సభలో మాట్లాడుతున్న ఆర్‌డిఒ రాణిసుస్మిత

పి4కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

కలెక్టర్ పి ప్రశాంతి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

మిషన్ 2047, పి4 కార్యక్రమాలను అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమాలపై కలెక్టరేట్‌లో మంగళవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పి4 కార్యక్రమంలో భాగంగా మార్గదర్శి, బంగారు కుటుంబాల జాబితాను రూపొందించాలన్నారు. సేవాభావం గల మార్గదర్శులను గుర్తించాలని, ప్రభుత్వం ఉన్నత ఆశయంతో రూపకల్పన చేసిన ఈ కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. విజన్ 2047పై ప్రతి నియోజక వర్గంలోనూ సమావేశాలు నిర్వహించాలన్నారు. ఈ ప్రక్రియను వారం రోజుల్లో పూర్తి చేయాలన్నారు. ప్రతి నియోజకవర్గానికి ఒక రివ్యూ ఫార్మేట్ రూపొందించుకోవాలని, ఆ మేరకు తగిన లక్ష్యాలు నిర్దేశించుకుని సమావేశాలు నిర్వహించాలని సూచించారు.

ఆగస్టు 15న డిఎల్‌పిఒ కార్యాలయాల ప్రారంభం

జిఒ 57 ప్రకారం ప్రభుత్వం డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాలను నోటిఫై చేసిందని, ఇందులో భాగంగా తూర్పుగోదావరి జిల్లాలో కొవ్వూరు జడ్‌పి భవనంలో (పాత గ్రామీణ నీటి సరఫరా కార్యనిర్వాహక ఇంజనీర్ కార్యాలయం) కొవ్వూరు డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయం, లాలాచెరువు గ్రామపంచాయతీ కార్యాలయంలో రాజమహేంద్రవరం డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వీటిని ఆగస్టు 15న ప్రారంభించనున్నామని కలెక్టర్ తెలిపారు. ఉపాధి పథకం సహాయ ప్రాజెక్టు డైరెక్టర్ విధుల పర్యవేక్షణ, గ్రామీణ నీటి సరఫరా శాఖ విధులు, గ్రామ వార్డు సచివాలయాల పర్యవేక్షణ విధులు మొదలైన వాటిని డివిజనల్ అభివృద్ధి అధికారులు నిర్వహిస్తారన్నారు. భవిష్యత్తులో అన్ని సంక్షేమ శాఖల పర్యవేక్షణ బాధ్యతలను డిడిఒలకు అప్పగించనున్నారని తెలిపారు. డిఎల్‌పిఒలు లేని డివిజన్లకు డిడిఒలని ఇన్‌ఛార్జి డిఎల్‌పిఒలుగా నియమిస్తూ పంచాయతీ రాజ్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. జిఒ 57 ప్రకారం అసిస్టెంట్ డైరెక్టర్, డ్వామా క్లస్టర్ ఆఫీసును డిడిఒ కార్యాలయంలో విలీనం చేసినట్లు చెప్పారు. ఈ సమావేశంలో డివిజనల్ అభివద్ధి అధికారులు ఎ.స్లీవారెడ్డి, పి.వీణాదేవి, ముఖ్య ప్రణాళిక అధికారి జెడి ఎల్.అప్పలకొండ, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్ఇ బిఎస్.గిరి, పంచాయతీరాజ్ ఎస్ఇ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

బడి తరువాత విద్యాబోధన తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి -దేవరపల్లి

మండలంలోని యర్నగూడెం మెయిన్ ఎలిమెంటరీ స్కూల్లో పార్డ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ నిర్వహించే బడి తరువాత విద్యా బోధన శిక్షణా తరగతులను హెచ్ఎం రామలక్ష్మి ప్రారంభించారు. ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు బడి తరువాత విద్యా బోధన అందిస్తూ వారికి విద్యా సామగ్రి ఇస్తూ మరింత విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు దశాబ్ద కాలంగా కషి చేస్తున్న పార్డ్ ఇండియా సంస్థ సేవలు అభినందనీయమని రామలక్ష్మి అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో పలుచోట్ల పార్డ్ ఇండియా సంస్థ బడి తరువాత విద్యా బోధన తరగతులు నిర్వహిస్తుందని, ఇది మంచి ఫలితాలు ఇస్తుందని సంస్థ సభ్యులు సోమిశెట్టి వెంకటరావు తెలిపారు. పార్డ్ ఇండియా వ్యవస్థాపకులు బీవీ స్వామి ఈ కార్యక్రమాన్ని మరింత విస్తత పరిచేందుకు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేష్, సుధాకర్, విష్ణు, బేతాల నాగమణి, పార్డ్ సంస్థ సభ్యులు దేవరాజు, అచ్యుతరావు, రవీంద్ర, సత్యనారాయణలు పాల్గొన్నారు.

ఘనంగా తానేటి వనిత పుట్టిన రోజు

ప్రజాశక్తి -దేవరపల్లి

మాజీ హోం మంత్రి, వైసిపి గోపాలపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి తానేటి వనిత పుట్టిన రోజు మండలంలోని యర్నగూడెం గ్రామం ఆర్ కన్వెన్షన్ హాల్లో మంగళవారం ఘనంగా జరిగింది. వైసిపి నాయకులు, కార్యకర్తల మధ్య ఆమె పుట్టినరోజు వేడుకలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొని వనితకు శుభాకాంక్షలు తెలిపారు.

26న విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - గోపాలపురం

గోపాలపురం 33/11 కెవి సబ్ స్టేషన్ పరిధిలో గల 11 కెవి గుడ్డిగూడెం ఫీడర్ పరిధిలోని పలు గ్రామాలకు ఈనెల 26దీన విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ శాఖ ఎఇ డి.శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. గుడ్డిగూడెం ఫీడర్ ఆర్‌డిఎస్ఎస్ వర్క్ నిమిత్తం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాను నిలిపేస్తామన్నారు. ఈ ఫీడర్ పరిదిలో ఉన్న తొక్కిరెడ్డిగూడెం, గుడ్డిగూడెం, కొవ్వూరు పాడు, కరగ పాడు, బుచ్చిపాలెం కన్జ్యూమర్స్‌కు విద్యుత్ సరఫరా ఉండదని స్పష్టం చేశారు. అలాగే ఆర్‌డిఎస్ఎస్ న్యూ బ్రేకర్ వర్క్ ఎరక్షన్ నిమిత్తం సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు గోపాలపురం 33/11 కెవి సబ్‌స్టేషన్‌కు విద్యుత్ సరఫరా నిలిపేస్తామన్నారు. ఈ సబ్ స్టేషన్ పరిధిలో వినియోగదారులు సహకరించాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి -దేవరపల్లి

రామన్నపాలెం 33/11 కెవి సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి బుచ్చయ్య పాలెం ఫీడర్‌లో ఆర్‌డిఎస్ఎస్ పనుల నిమిత్తం దేవరపల్లి సెక్షన్ బుచ్చియ్యపాలెం, అచ్యుయ్యపాలెం గ్రామాలకు బుధవారం ఉదయం 8:30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటలకు వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎపిఇపిడిసిఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎన్.నారాయణ అప్పారావు తెలిపారు. వినియోగదారులు ఈ విషయాన్ని గుర్తించి సహకరించాలని కోరారు

ఉండ్రాజవరం : తేతలి 33/11 కెవి సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి తేతలి - కాల్దరి ఫీడర్‌లో ఆర్‌డిఎస్ఎస్ పనుల నిమిత్తం బుధవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నామని ఎపిఇపిడిసిఎల్ ఇఇ ఎన్.నారాయణఅప్పారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పసలపూడి, వడ్లూరు, కాల్దరి గ్రామస్తులు సహకరించాలని కోరారు. వ్యవసాయ వినియోగ దారులకు ఉదయం 5గంటల నుంచి 9 గంటల వరకు విద్యుత్ సరఫరా చేస్తామన్నారు.

అధికారులపై లెఫ్టినెంట్ గవర్నర్‌కు ఫిర్యాదు

ప్రజాశక్తి - యానాం

యానాంలో అధికారుల పనితీరు, అభివృద్ధి పనుల పట్ల నిర్లక్ష్యం, భూమిపూజ చేసిన పనులను చేపట్టడంలో కాలయాపన చేయడం తదితర అంశాలపై పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌కు ఫిర్యాదు చేసినట్టు ఎంఎల్ఏ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తెలిపారు. మంగళవారం లెఫ్టినెంట్ గవర్నర్ కైలాష్ నాథన్‌ను ఎంఎల్ఏ మర్యాద పూర్వకంగా కలిశారు. నూతన మున్సిపల్ కమిషనర్‌గా ఐఎఎస్ అధికారిని నియమించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా నూతన పరిపాలనాధికారిని కూడా ఒక ఐఎఎస్ అధికారిని నియమించాలని కోరారు. యానాంలో కొన్నేళ్లుగా పెండింగులో ఉన్న ఎంఎల్ఏ, ఎంపీ నిధులకు సంబంధించిన పనులకు భూమి పూజ చేసినా, ఈ పనులు పూర్తిస్థాయిలో జరగడంలేదన్నారు. పనుల్లో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఆయా గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీ పనులు చేపట్టకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. పలు అంశాలను గవర్నర్‌కు వివరించానని తెలిపారు. ఈ నెలలో ప్రభుత్వం విడుదల చేసిన ఒక గజిట్ నోటిఫికేషన్ వల్ల దళితులకు అన్యాయం జరుగుతుందని దానిని పున:పరిశీలించి కొన్ని మార్పులు చేసి దళితులకు న్యాయం చేయాలని కోరారు. ఇప్పటికే నివేదిక గవర్నర్ కార్యాలయానికి, మంత్రికి సంబంధించిన శాఖ ఉన్నతాధికారులకు అందించానని తెలిపారు.

NAME CHANGE

I, ALLAM ABHIRAM (New Name), S/o. Allam Satyanarayana, previously called ALLAM HOSANNA (Old Name), Resident of D.No. 2-104, Agraharam, Chollangipeta, Chollangi, Tallarevu Mandalam, East Godavari - 533461. Now changed my name from **ALLAM HOSANNA** (Old Name) to **ALLAM ABHIRAM** (New Name). Hence forth I wil be called as **ALLAM ABHIRAM** (New Name) for all purpose.

పేరు మార్పు

మల్కిపురం మండలం, లక్కవరం గ్రామానికి చెందిన మారుబూడి వినీత్ షాలేమ్ రాజ్, S/o. వెంగల్ రావ్ అను నేను తెలియజేయునది ఏమనగా, ఇంతవరకు నా పేరును **మారుబూడి వినీత్ షాల్ రాజ్** S/o. వెంగల్ రావ్ గా పిలవబడగా ఇకపై నా పేరు **మారుబూడి వినీత్ షాలేమ్ రాజ్** గా మార్పు చేయడమైనది. కాబట్టి యావన్మంది గమనించవలసిందిగా కోరుచున్నాను.

మారుబూడి వినీత్ షాలేమ్ రాజ్
S/o. వెంగల్ రావ్,
డో.నెం. 1-47, లక్కవరం,
మల్కిపురం మండలం,
డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా,

లింక్ దస్తావేజులు పోయినవి

పద్మావతి దొంతంశెట్టి, W/o. సత్యనారాయణ, డో.నెం. 46-12-7/ఎ, దానవాయిపేట, రాజమండ్రి, తూ॥గో॥జిల్లాలో నివసిస్తున్న నా యొక్క ఒరిజినల్ లింక్ దస్తావేజులు 1) **1842/1944, Dt. 19-7-1944, SRO, రాజమండ్రి,** 2) **8426/1985, Dt. 14-10-1985, SRO, రాజమండ్రి,** 3) **30/1987, Dt. 8-6-1987, SRO, రాజమండ్రి,** 4) **3871/1987, Dt. 1-6-1987, SRO, రాజమండ్రి,** 5) **5857/1987, Dt. 20-7-1987, SRO, రాజమండ్రి** నెంబర్లు గల ఒరిజినల్ లింక్ దస్తావేజులు **ది. 10-6-2025వ తేదీన** నేను కవరులో పెట్టుకొని ధవళేశ్వరం బస్టాండ్ వద్ద జిరాక్స్ నిమిత్తం వెళ్ళుచుండగా ధవళేశ్వరం బస్టాండ్ వద్ద పడిపోయినది. ఎంత వెతికిన కనిపించలేదు. కనుక ఎవరికైన పై లింక్ దస్తావేజులు దొరికిన ఎడల ఈక్రింది అడ్రస్‌కు తెలియపర్చవలసిందిగా కోరుచున్నాను. తెలియపర్చిన వారికి తగిన పారితోషకం ఇవ్వబడును.

పద్మావతి దొంతంశెట్టి
46-12-7/ఎ, దానవాయిపేట, రాజమండ్రి
తూ॥గో॥జిల్లా, సెల్: 9441149614

మహారాజశ్రీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల అప్పీలెంట్ కమీషన్ వారి కోర్టు : విజయవాడ

I.A. No. 1401/2024 & I.A.No. 1402/2024 in F.A. No. 736/2024

బిట్వీన్ :

IFB ఇండస్ట్రీస్ లిమిటెడ్, రిప్రెజెంటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, సిద్ధార్థ మిశ్రా, L1, వేర్న ఇండస్ట్రియల్ ఎస్టేట్, గోవా ....అప్పీలెంట్ / 4th అపోజిట్ పార్టీ

1) వస్కూరి నాగలక్ష్మి మరియు 4 ఇతరులు

టు : రెస్పాండెంట్ -2 :

వస్కూరి పూజిత తనూజ, తండ్రి : వెంకట రామయ్య, వయస్సు 18 సం॥లు, నివాసం: డోర్ నెం. 1-129/2, ఆంజనేయస్వామి గుడి దగ్గర, బి.సవరం, రాజోలు మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.

పై తెలిపిన అప్పీలు మీకు నోటీసు నిమిత్తం ది.17-7-2025న వాయిదా వున్నందున ఆ రోజున మీరు ప్రత్యక్షంగా గానీ, లాయరుగారి ద్వారా గానీ హాజరు కావలయును. లేనియెడల ఈ అప్పీలు మీ పరోక్షమున తీర్మానం చేయబడునని ఈ పత్రికా ప్రకటన మూలంగా తెలియజేయటమైనది.

వాయిదాతేది : 17-7-2025

ఉప్పులూరి ప్రకాశం,
అడ్వకేట్, విజయవాడ.
ఫోన్ : 94403 23149

In the Court of the IIIrd Additional District Judge at Kakinada

E.P. No. 9/2024 in O.S. No. 85/2023

Between:

Magapu Sundara Rao ***...DHr/ Plaintiff***

AND

Medisetti Mohana Sandhya ***...JDr/ Defendant***

To:

Medisetti Mohana Sandhya, W/o. Suresh, R/o. D.No. 5-184, Venkata Ramana Nagar, Indrapalem, Kakinada.

పై నెంబరు అమలు గ్రంథములో JDr అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 09-07-2025వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై అమలు గ్రంథము మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

ఆర్.గోపిమోహన్
జి.వి.వి.ఎస్.వరప్రసాద్
అడ్వకేట్స్, కాకినాడ, సెల్:9849893889

సర్టిఫికెట్ పోయినవి

పూర్వం తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, తొండంగి మండలం, ఎస్.సి. పేట కాలనీ, డో.నెం. 6-33రు కాపురస్తులు ముప్పిడి అర్జునరావు గారి కుమార్తె **ముప్పిడి ఝాన్సీ** గారు యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా యొక్క 10వ తరగతికి సంబంధించిన అనగా జిల్లా పరిషత్ హైస్కూలు, బెండపూడి (Z.P. High School, Bendapudi), Roll No.**2208123528**, ది.06-06-2022 గల 10వ తరగతి మార్కుల సర్టిఫికెట్‌ను జిరాక్స్ నిమిత్తం ది.13-06-2025వ తేదీన మా ఇంటి నుండి బెండపూడి బస్‌స్టాండ్ దగ్గర గల జిరాక్స్ షాపునకు వెళ్ళుచుండగా నా యొక్క 10వ తరగతి మార్కుల సర్టిఫికెట్ పడిపోయినది. కావున ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

ముప్పిడి ఝాన్సీ
D/o. అర్జునరావు, డో.నెం.6-33, ఎస్.సి.కాలనీ,
తొండంగి మండలం, కాకినాడ జిల్లా - 533406
ఆంధ్రప్రదేశ్, సెల్: 8125244052

మహారాజశ్రీ పెద్దాపురం 7వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి వారి కోర్టులో

G.O.P. No. 41/2025

Between:

Nethi Mammadevi

(In the matter of minors 1. Neti Shanmukha Dhanunjaya Rammohan, 2. Nethi Venkata Sai Naga Vijay Dhanush, residents of Annavaram Village, Sankhavaram Mandal, Kakinada District) ***...Petitioner***

AND

Nill ***...Respondents***

పై నెంబరులో తెలిపిన పిటీషనరు కుమారులు 1. నేతి షణ్ముఖ సత్య ధనుంజయ రామ్మోహన్, 2. నేతి వెంకట సాయి నాగ విజయ్ ధనుష్ అనువారలు మైనర్లు అయినందున పిటీషనరుకి ఈ క్రింది తెలిపిన షెడ్యూలు దాఖలా ఆస్తిని ఆమె కుమారులు చదువులు, తదితర ఖర్చులు నిమిత్తం అమ్ముటకు పర్మిషను ఇప్పించవలసినదిగా పై పిటీషనరు ఈ ఒరిజినల్ పిటీషను పై కోర్టులో దాఖలు చేయడమైనది. సదరు విషయము పైన ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్న యెడల **ది. 27-6-2025 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి వారి యొక్క ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని ఎడల పరోక్షమున తీర్మానించబడునని ఈ ప్రకటన ద్వారా శ్రీ కోర్టు వారి ఆర్డరుతో తెలియజేయడమైనది.

SCHEDULE

East Godavari District, Presently Kakinada District, Tuni Sub Registry, Sankhavaram Mandal, Annavaram Village, nearby Door No. 6-220, Ziroyiti Wet S.No. 81/2, Plot No. 81 after dividing as plots, residential site and extent of 144.44 or 120.76 mts on western side out of 166.66 residential site situated within following empty side boundaries.

EAST: Land sold to Akasapu Naga Maleeswara Rao 50 feets. **SOUTH:** Plot No. 78 site 26 feets. **NORTH:** Plot No. 78 site 50 feet. **WEST:** 25th feets width road 26 feets.

The above boundaries 144.44 sq.yards, all easementary rights usual rights etc.,

J.S.N.G.A.RAJU
Advocate, Prathipadu
Cell: 9985065778

మహారాజశ్రీ అనపర్తి సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

I.A NO: 642/2022 IN O.S.No. 186/2020

Between:

సంగిసెట్టి సూరయ్య, S/o. సూర్యనారాయణ, డోర్ నెంబర్: 3-176, శ్రీరాం నగర్, అనపర్తి గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా, పిన్ కోడ్ : 533 342. ***...వాది***

మరియు

బుద్ధవరపు శ్రీనివాస సూర్యనారాయణ (DIED) and 3 others, ***...ప్రతివాదులు***

To:

D-4: బుద్ధవరపు మంజు అంజని, D/o. బుద్ధవరపు శ్రీనివాస సూర్యనారాయణ (లేటు), డోర్ నెంబర్: 3-65, సూర్య స్ట్రీట్, ద్రాక్షారామం, రామచంద్రాపురం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా పిన్: 533262.

పై నెంబరు దావా గ్రందమునకుగాను 4వ ప్రతివాది హాజరు నిమిత్తము మీకు ఎన్నిసార్లు కోర్ట్ నోటిసులు పంపినను మీరు ఉద్దేశ్యం పూర్వకముగా సదరు కోర్ట్ నోటిసులు త్రిప్పి వేయుచున్నారు కావున **ది. 01-07- 2025 ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయముగా గని లేదా మీ తరపు అడ్వకేట్ గారి ద్వారాగాని శ్రీ పైన తెలిపిన కోర్ట్ వారి ఎదుట హాజరు అయ్యి సదరు పిటిషన్ లో మీ ఆక్షేపణలను తెలుపుకోనవలెను, లేనియడల సదరు పీటిషన్ ను మీకు పరోక్షంగా శ్రీ కోర్ట్ వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్ట్ వారి ఉతర్వులు అనుసరించి మీకు ఈ ప్రకటన ద్వార తెలియజేయడమైనది)

టి.వి.వి.రమణమూర్తి, అడ్వకేట్
దుప్పలపూడి, సెల్: 9652736367(4)

మహారాజశ్రీ అనపర్తి సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

O.S.No. 91/2023

Between:

కర్రి విజయ భాస్కరరెడ్డి, S/o. బ్రహ్మారెడ్డి, డోర్ నెంబర్: 2-53/2, కోప్పవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పు గోదావరి జిల్లా, పిన్ కోడ్ : 533346. ***...వాది***

మరియు

1. మోర్త మీరయ్య, S/o. ఈశ్వరుడు, హరిజన కాలనీ, మదిగాపేట, చర్చి ఎదురుగా, శివల గ్రామం, K.గంగవరం మండలం, తూర్పుగోదావరి జిల్లా, పిన్ కోడ్ : 533262
2. మోర్త ఈశ్వరుడు, S/o. మీరయ్య, హరిజన కాలనీ, మదిగాపేట, చర్చి ఎదురుగా, శివల గ్రామం, K.గంగవరం మండలం, తూర్పుగోదావరి జిల్లా, పిన్ కోడ్ :533262 ***...ప్రతివాదులు***

పై నెంబరు దావా గ్రందమునకుగాను 1 & 2 ప్రతి వాదులు హాజరు నిమిత్తము మీకు ఎన్నిసార్లు కోర్ట్ సమన్స్ పంపినను మీరు ఉద్దేశ్యం పూర్వకముగా సదరు కోర్ట్ సమన్స్ త్రిప్పి వేయుచున్నారు కావున **ది. 01-07-2025 ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయముగా గని లేదా మీ తరపు అడ్వకేట్ గారి ద్వారాగాని శ్రీ పైన తెలిపిన కోర్ట్ వారి ఎదుట హాజరు అయ్యి సదరు పిటిషన్ లో మీ ఆక్షేపణలను తెలుపుకోనవలెను, లేనియడల సదరు పీటిషన్ ను మీకు పరోక్షంగా శ్రీ కోర్ట్ వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్ట్ వారి ఉతర్వులు అనుసరించి మీకు ఈ ప్రకటన ద్వార తెలియజేయడమైనది)

టి.వి.వి.రమణమూర్తి, అడ్వకేట్
దుప్పలపూడి, సెల్: 9652736367(4)

In the Court of the IV Addl. Civil Judge (Junior Division), Rajamahendravaram

O.S. No. 381/2024

Between:

Bank of Baroda, a Body Corporate Constituted under the Bank ing Companies (Acquisition and Transfer of Undertakings) Act, 1970, having branches all over India including the one at Kothapalli, represented by it's Principal Officer and Branch Manager, Kumarapu Bhaskara Rao, Kothapalli, Gokavaram Mandal. ***...Plaintiff***

AND

1. Govardhanam Sita Rama Gowthami, D/o. late Anantha Kesavacharyulu, H.No. 802, Second Floor, Saraswathi Apartments, Chandrika, Avanthika Raki Avenues, Rajanagararam, Rajanagaram Mandal, JCJ Rajamahendravaram.
2. Govardhanam S.Phaneendra Geetavani, W/o. late Anantha Kesavacharyulu, H.No. 802, Second Floor, Saraswathi Apartments, Chandrika, Avanthika Raki Avenues, Rajanagararam, Rajanagaram Mandal, JCJ Rajamahendravaram.
3. Govardhanam Bhaskara Sarath Chandra, W/o. late Anantha Kesavacharyulu, H.No. 802, Second Floor, Saraswathi Apartments, Chandrika, Avanthika Raki Avenues, Rajanagararam, Rajanagaram Mandal, JCJ Rajamahendravaram. ***...Defendants***

పై నెంబరు దావాలో 1, 2, 3 ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 01-7-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

మైలవరపు శ్రీకాంత్
రాజమండ్రి అడ్వకేట్, రాజమండ్రి
24-6-2025 సెల్:9848061368